
బాలానగర్‌లో..


రిక్షా పుల్లర్స్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో..


ఆల్విన్‌కాలనీలో..


సీనియర్ సిటిజన్ భవనంలో..

ఊరూ వాడా జెండా పండుగ


కాంగ్రెస్ కార్యాలయం వద్ద..

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డివిజన్‌ల కార్పొరేటర్లు, కాంగ్రెస్, బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జిలు, సంక్షేమ సంఘాల నాయకులు, పలు పాఠశాలల విద్యార్థులు, బస్తీ, కాలనీ నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు.
కూకట్‌పల్లి (జోన్‌బృందం)


మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు


గంగపుత్ర సంఘంలో.


స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్


బాలాజీనగర్‌లో..


జాతీయ జెండాను ఆవిష్కరించిన కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతరావు


నిజాంపేటలో..


పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేస్తున్న మోతే లక్ష్మారెడ్డి, తదితరులు


ప్రకాష్‌నగర్‌లో..


కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో..


బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో..


జేఎన్‌టీయూలో..




కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో..


రామ్‌దేవ్‌రావ్ ఆసుపత్రిలో..


పండిట్ నెహ్రూ నగర్‌లో..


వార్డు కార్యాలయంలో..


వల్లభ్‌నగర్‌లో..

శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో షెడ్ ప్రారంభం


శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో షెడ్‌ను ప్రారంభించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో నిర్మించిన షెడ్‌ను గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాలయం ఆవరణలో దాతల సహకారంతో షెడ్‌ను నిర్మించటం అభినందనీయమన్నారు. దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ ముదిరాజ్, నాయినేని చంద్రకాంత్‌రావు, ప్రసాద్, జిల్లా గణేష్, అనిల్ రెడ్డి, కాశీనాద్ యాదవ్, కృష్ణరావు, కట్ట శ్రీనివాస్, సమ్మారెడ్డి, పోశెట్టి గౌడ్, చంద్రమోహన్ సాగర్, శివ సాగర్, దాతలు కౌశల్, సంతోష్, వీర రాఘవయ్య, మల్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు కనకరాజు, గోవర్ధన్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాత కస్టమర్ పేరిట రూ.లక్ష కాజేశారు

వెంగళరావునగర్: పాత క్లయింట్ పేరుతో ఫోన్ చేసి న్యూమరాలజిస్ట్ నుంచి నగదు కాజేసిన సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... వెంగళరావునగర్‌లో నివాసం ఉండే అప్పారావు సంఖ్యాశాస్త్రం చెబుతుంటాడు. ఈ నెల 6వ తేదీన అమెరికాలో నివసించే దేవిరెడ్డి కార్తికేయ అనే తన పాత క్లయింట్ పేరుతో వాట్సాప్ మెసేజ్ వచ్చింది. తనకు అర్జంటుగా రూ.50 వేలు కావాలని అడిగాడు. దాంతో అప్పారావు వాటిని పంపాడు. మరో గంటలో ఇంకో రూ.50 వేలు పంపాలని కోరగా వాటిని కూడా పంపించాడు. 8వ తేదీ మరోసారి నగదు పంపాలని అడగటంతో అప్పారావుకు అనుమానం వచ్చి అది సైబర్ మోసమని గ్రహించాడు. దాంతో బాధితుడు గురువారం మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలి


గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్సీ తదితరులు

- జిల్లాలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి
- కలెక్టరేట్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ
- హాజరైన కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్లు, సమరయోధులు


మాట్లాడుతున్న పట్నం మహేందర్‌రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: మేడ్చల్ జిల్లాను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ప్రగతి పథంలో నడిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ అవరణలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ... 'అభయ హస్తం' పథకం కింద రూ. 500 రాయితీపై జిల్లాలో 74,457 మందికి వంట గ్యాస్ సరఫరా పథకం అమలవుతోందన్నారు. ఇప్పటి వరకు 1,2,393 సిలిండర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.

◆ జిల్లాలో నిత్యం 5 లక్షల మంది చొప్పున ఇప్పటి వరకు 11.75 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారన్నారు. తద్వారా రూ. 270 కోట్ల మేర లబ్ధిపొందినట్లు తెలిపారు.

◆ గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 2,33, 515 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తద్వారా రూ. 50.12 కోట్ల ఆర్థిక ప్రయోజనాన్ని పొందారన్నారు.

◆ జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నూతనంగా 136 మంది ఉపాధ్యాయులను నియమించామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచామన్నారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లకు రూ. 12 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. పంట రుణమాఫీ పథకం కింద రైతు కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున జిల్లాలో రెండు విడతల్లో రూ. 17.81 కోట్ల పంట రుణాలను మాఫీ చేశామన్నారు. తద్వారా 3094 మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు.

◆ 'రైతు బీమా పథకం' ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో చనిపోయిన 545 రైతుల కుటుంబాలకు రూ. 27.25 కోట్లు నేరుగా వారి నామినీల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.

◆ యువత నైపుణ్యాల అభివృద్ధి భాగంగా జిల్లాలో టాటా కంపెనీ వారి సౌజన్యంతో అల్వాల్, మేడ్చల్, శామీర్‌పేట్‌లలో ఐటీఐలను ఎంపిక చేసి అందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టామన్నారు.

◆ జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా పచ్చదనాన్ని 24 శాతం నుంచి 33 శాతానికి పెంచటం లక్ష్యంగా మేడిపల్లి, దూలపల్లి, కండ్లకోయ, నారపల్లిలో అటవీ బ్లాకులు, నాగారంలో పట్టణ ఉద్యానవనాన్ని అభివృద్ధి చేశామన్నారు.

◆ కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి (రెవెన్యూ), రాధికాగుప్తా(లోకల్ బాడీస్), డీఆర్‌ఓ హరిప్రియ, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, స్వాతంత్య్ర సమర యోధులు, వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల వేషధారణ





స్వాతంత్య్రదినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లిలోని వివిధ పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్య్ర కోసం పోరాడిన మహనీయుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. ఆర్‌ఆర్‌నగర్‌లోని రెయిన్‌బో కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.స్కూల్ కారస్పాండెంట్ నాగుర్‌బాబు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.
– ఓల్డ్ బోయిన్‌పల్లి





కూకట్‌పల్లిలో భారీ వర్షం


భారీ వర్షం కురుస్తున్న దృశ్యం


రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో గురువారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లు చెరువులను తలపించాయి. 2 గంటల పాటు కురిసిన వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆల్విన్‌కాలనీ, ధరణి నగర్, మాధవరావు నగర్, ప్రశాంత్ నగర్, దీనదయాల్ నగర్, భరత్ నగర్, ప్రభాకర్‌రెడ్డి నగర్, ఫతేనగర్ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరటంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీశారు. వివేకానందనగర్ కాలనీ నుంచి శేషాద్రినగర్‌లో రహదారులు చెరువులను తలపించాయి.

అనాథాశ్రమ విద్యార్థులకు సన్మానం


విద్యార్థులను సన్మానిస్తున్న శ్రద్ధ గ్లోబల్ ఆసుపత్రి ఫౌండర్, చైర్మన్ బాబోజీ తదితరులు

మూసాపేట: అనాథాశ్రమంలో పెరిగి ఉన్నత స్థాయికి చేరిన విద్యార్థులను ఎంత అభినందించినా తక్కువేనని శ్రద్ధ గ్లోబల్ ఆసుపత్రి ఫౌండర్, చైర్మన్ బాబోజీ అన్నారు. గురువారం మూసాపేట రాఘవేంద్ర నగర్‌లోని చీర్స్ ఫౌండేషన్‌లో శ్రద్ధ గ్లోబల్ ఆసుపత్రి, మహదేవపురం ఆధ్వర్యంలో విద్యార్థులను సన్మానించి మెమొంటోలు అందజేశారు. అనంతరం చీర్స్ ఫౌండేషన్ అధినేత అశోక్ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా బాబోజీ మాట్లాడుతూ అనాథాశ్రమంలో పెరిగి హోటల్ మేనేజ్‌మెంట్‌లో సింగపూర్, మలేషియాలో శిక్షణ తీసుకున్నారని, ఇంజినీరింగ్ సీటు సంపాదించారన్నారు. కొందరు విద్యార్థులు అన్ని అవకాశాలు ఉన్నా సరిగ్గా చదవడం లేదని, అలాంటిది అనాథాశ్రమంలో పెరిగి అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో వీరి చదువుకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు బీవై నాయుడు, వెంకట్‌కుమారి, ఆదినారాయణ, మధు, సన్నిబాబు, విజయమాధురి, అనిల్, సోను తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



రాయదుర్గం: రాయదుర్గంలో వైభవ మహాలక్ష్మీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం ముగిశాయి. ఆలయంలో గురువారం మూల నక్షత్రం శుభ ముహూర్తాన వైభవ మహాలక్ష్మీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



రాయదుర్గం: మణికొండ వాసవీ క్లబ్ కపుల్స్ బృందం ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు క్లబ్ అధ్యక్షుడు వంగవీటి వంశీకృష్ణ, కార్యదర్శి తల్లాడ యశ్వంత్ పుస్తకాలు పంపిణీ చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ కలగార్ల నిరీష, కోశాధికారి శిరీష, రీజియన్ చైర్మన్ గంగిశెట్టి నవీన్‌కుమార్, రీజియన్ కార్యదర్శి రామ్‌సురేష్, జిల్లా ఇన్‌చార్జి కిరణ్‌కుమార్, నాయకుడు ఈశ్వర్, క్లబ్ కార్యవర్గ సభ్యులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సేవ్ బంగ్లాదేశ్ హిందూస్' ర్యాలీ



రాయదుర్గం: బంగ్లాదేశ్‌లో సేవ్ హిందూస్, సేవ్ హ్యూమానిటీస్' అంటూ టెలికామ్‌నగర్‌లో గురువారం స్థానికులు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. భారతీయులపై దాడులు చేయడం అందరూ ఖండించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు రవీందర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, దినేష్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, సుభాష్, వెంకటేష్, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్, కోమల్, కాలనీవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడొద్దు

పటాన్‌చెరు టౌన్: ట్రాన్స్‌జెండర్లు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడొద్దని పటాన్‌చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి సూచించారు. పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో గత కొంతకాలంగా ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు ,ఇతర రహదారుల పక్కన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పటాన్‌చెరు పోలీసుల దృష్టికి రావడంతో బుధవారం రాత్రి పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు.ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్‌రెడ్డి వారికి అవగాహన కల్పించారు. సమాజంలో మంచి నడవడికతో గుర్తింపు తెచ్చుకునేలా ఉండాలని సూచించారు.